క్లుప్తంగా

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

వరంగల్ అర్బన్ : హనుమకొండ చౌరస్తా విజయ టాకీస్ రోడ్డుకు ఇరువైపులా వెలిసిన తాత్కాలిక షెడ్లను, సైన్ బోర్డులను బల్దియా సిబ్బంది శుక్రవారం తొలగించారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు బల్దియా టౌన్ ప్లానింగ్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ముందుస్తు సమాచారం ఇవ్వకుండా తొలగించడం సరికాదని అడ్డుకున్నారు. బల్దియా నిబంధనలను, కమిషనర్ ఆదేశాలు పాటిస్తున్నామని బల్దియా సిబ్బంది సూచించారు. కూల్చివేతల్లో టౌన్ ప్లానింగ్, ప్రజారోగ్య సిబ్బంది, ట్రాఫిక్, సివిల్ పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు. ఇన్‌చార్జ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ప్రశాంత్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ అవినాష్, డీఆర్ఎఫ్ టీం సభ్యులు పాల్గొన్నారు.

జువైనల్ హోంకు ఐదుగురు మైనర్లు

కాజీపేట : కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ డ్రైవింగ్ చేస్తున్న ఐదుగురి బాలురను పట్టుకుని శుక్రవారం జువైనల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా ఒక రోజు బాలల పరిశీలన గృహానికి పంపిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు సీఐ వెంకన్న తెలిపారు. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టి ద్విచక్ర వాహనాలను నడుపుతున్న ఐదుగురిని పట్టుకున్నట్లు చెప్పారు. న్యాయమూర్తి పిల్లల డ్రైవింగ్‌ను మొదటి తప్పుగా భావించి ఒకరోజు జువైనల్ హోంకు పంపించినట్లు తెలిపారు. వీరితో పాటు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 15 మందిని పట్టుకుని కోర్టులో హాజరుపర్చగా 13 మందికి జరిమానా విధించగా ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్షను ఖరారు చేస్తూ న్యాయమూర్తి ఫాతిమా చిన్నప్ప తీర్పునిచ్చినట్లు చెప్పారు.

చీరల పంపిణీ

రామన్నపేట : దీపావళి పండుగ సందర్భంగా శ్రీ మహాదేవ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సొసైటీ, వయోవృద్ధుల సంక్షేమ సంస్థ, కొత్తవాడ అధ్యక్షుడు సన్నెపు సంజీవరావు అధ్యర్యంలో నగరంలోని 22, 23 డివిజన్‌లోని పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, శాలువాలు పంపిణీ చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, ఆడెపు స్వప్న, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు, నాయకులు రాజ్‌కమల్, శ్రీనివాస్, కమిటీ కార్యదర్శి మల్లిక, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రోగ్రెస్ స్కూల్

హన్మకొండ చౌరస్తా : హనుమకొండ రెడ్డి కాలనీలోని ప్రోగ్రెస్ స్కూల్ విద్యార్థులు తమ అసాధారణమైన ప్రతిభతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్నారు. స్కూల్ ఆవరణలో శుక్రవారం తెలుగు బుక్ ఆఫ్ రికార్డు సర్టిఫికేషన్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చైర్మన్ చింతపట్ల వెంకటచారి మాట్లాడుతు పిల్లల్లో క్రమశిక్షణ, పట్టుదల, సృజనాత్మకతను పెంపొందించినప్పుడే భవిష్యత్‌లో అనుకున్నది సాధిస్తారని అన్నారు. అనంతరం ఏడుగురు విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.స్కూల్ చైర్మన్ మల్లాది ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ ఆశిష్‌రెడ్డి పాల్గొన్నారు.

సీపీఎం నాయకుల అరెస్ట్

ఖిలా వరంగల్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ సీపీఎం రాష్ట్ర కమిటీ 17న చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో శుక్రవారం ఉదయాన్నే మిల్స్‌కాలనీ పోలీసులు సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య, నాయకులు సింగారపు బాబు, నలిగంటి రత్నమాల, ఎండీ.బషీర్, కోరబోయిన కుమారస్వామిలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు సీఐ రమేశ్ తెలిపారు.

అభివృద్ధికి సహకరించాలి

హసన్‌పర్తి : మండలంలో జరిగే అభివృద్ధి పనులకు సహకరించాలని ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన సుమా వాణి అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమెను శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు కలిశారు. ఈసందర్భంగా శాలువతో సత్కరించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, మాజీ ఎంపీపీ సునీత, రైతు బంధు సమితి జిల్లా మాజీ కార్యవర్గ సభ్యుడు విక్టర్‌బాబు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాగ్దేవిలో కామర్స్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఎక్స్‌పో

హన్మకొండ : హనుమకొండ నయీంనగర్‌లోని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం కామర్స్ బిజినెస్ మేనేజిమెంట్ ఎక్స్‌పో 2025 నిర్వహించారు. కాకతీయ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.అమరవేణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. విద్యార్థుల ప్రదర్శనలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.శేషాచలం, కామర్స్ బిజినెస్ మేనేజిమెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ కృష్ణమాచారి, వాణిజ్యం, వ్యాపార నిర్వహణ విభాగాధిపతి సి.దత్తాత్రేయులు, డాక్టర్ పి.సుగుణాకర్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అధ్వానంగా సీసీ రోడ్లు

- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



ధ్వంసమైన బాపూజీనగర్ - అంబేద్కర్ నగర్ రోడ్డు

కాజీపేట రూరల్: కాజీపేట 47వ డివిజన్‌లోని బాపూజీనగర్ మెయిన్ రోడ్డు నుంచి అంబేద్కర్ నగర్, పోచమ్మగుడి కాలనీకి వెళ్లే ప్రధాన సీసీ రోడ్డుతో పాటు అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. దాంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంబేద్కర్ నగర్, బాపూజీనగర్, కూరగాయాల మార్కెట్‌కు వెళ్లే దారి గుంతలుపడి, కంకర తేలి ధ్వంసమైంది. దెబ్బతిన్న రోడ్డును ఆనుకొని డ్రెయినేజీ ఉంది. ఈ క్రమంలో రాత్రి వేళల్లో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేయాలని విన్నవించినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతులు చేయాలి



బాపూజీనగర్ నుంచి అంబేడ్కర్ నగర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు అధ్వానంగా తయారైంది. గుంతలు పడి, కంకర తేలడంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని రోడ్లకు మరమ్మతులు చేయాలి.

– జి.శంకర్, స్థానికుడు

విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం పెంపొందించాలి

- కేయూ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్‌రెడ్డి

కేయూ క్యాంపస్ : విద్యార్థుల వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించటంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమని కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కేయూ పరిపాలన భవనంలోని సెనేట్ హాల్‌లో నిర్వహించిన కేయూ పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్ జిల్లాల కన్వీనర్ డాక్టర్ ఎం.రాంబాబు, డాక్టర్ ప్రసన్నకుమార్, జంబు, అనిల్‌కుమార్, కేయూ స్టూడెంట్స్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ రాధిక మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని యాజమాన్యాల కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

‘తనిష్క్’లో ప్రత్యేక ఆఫర్లు

వరంగల్ : హనుమకొండ తనిష్క్ బంగారు వజ్రాభరణాల స్టోర్‌లో ప్రత్యేక ఆఫర్లను కాళోజీ ఆరోగ్య వర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ నందకుమార్‌రెడ్డి శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేటి బంగారు వజ్రాభరణాల అమ్మకందారు టాటా ఉత్పత్తి తనిష్క్ జ్యువెలర్స్ వరంగల్‌లో అత్యంత ఆధునిక హంగులతో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ బుచ్చిరెడ్డి, ఎస్‌బీఐ ఎంఎస్ఎఈ ఏజీఎం రాజశేఖర్, ఫ్రాంచైజీ పార్టనర్స్, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ పీ.వీ.నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వీసీ నందకుమార్‌రెడ్డి

మార్కెట్ ఉద్యోగి కుటుంబానికి చేయూత

వరంగల్ : ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి మూషం పృథ్వీకిరణ్ 30–12–2024న ప్రమాదానికి గురై మృతిచెందాడు. అతని ఆకస్మిక మరణంతో ఇద్దరు చిన్న పిల్లలు ఉన్న కుటుంబానికి మానవతా దృక్పథంతో వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, వరంగల్ సిటీ కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్‌లు సంయుక్తంగా పృథ్వీకిరణ్ పిల్లలైన మూడేళ్ల త్రైలోక్య పేర రూ.1,50,000లు, ఆరు నెలల కుషాల్ నందన్ పేర రూ.1,00,000లు మొత్తం రూ.2,50,000లు బ్యాంక్‌లో ఫిక్స్ చేసిన డిపాజిట్ బాండ్లను ఆర్‌జేడీ ఉప్పల శ్రీనివాస్, డీడీఎం వి.పద్మావతి, డీఎంఓ కే.సురేఖల సమక్షంలో మృతుని భార్య నళినీకి అందజేశారు. కార్యక్రమంలో వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేద ప్రకాశ్, కాటన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్కూరి నాగభూషణం వరంగల్ ఉమ్మడి జిల్లా కాటన్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతలపల్లి వీరారావు, మార్కెట్ గ్రేడ్–2 కార్యదర్శులు శ్రీరాం రాము, అంజిత్ రావు, ఎఎస్ రాజేందర్, వినయ్‌కాంత్, మురళీ, సిటీ కాటన్ ఇండస్ట్రీస్ యజమానులు పాల్గొన్నారు.



మృతుడి భార్యకు బాండ్లను అందజేస్తున్న మార్కెటింగ్ అధికారులు, చాంబర్ ప్రతినిధులు

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

ఎంజీఎం : కాకతీయ వైద్య కళాశాల ఆవరణలో గల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఐదు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ఇతర అన్ని సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద నాయక్, జిల్లా కార్యదర్శి జె.సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఎదుట ఉద్యోగులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బందికి 5 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండటం వలన కుటుంబాలు గడవక, అప్పులు పుట్టక చాలా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి వెంటనే కార్మికులు వేతనాలు చెల్లించడంతో న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శోభ, సంధ్య, భానురేఖ, రాజు, అనిత, అమస్, కమాదేవి, అనిల్, రాజ్‌కుమార్, దేవిక, హిమబిందు, రాము, రత్నకుమారి, ప్రసాద్, రజిత, లేఖన, శిరీష, పాల్గొన్నారు.

రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలి

వరంగల్ చౌరస్తా : అవినీతి, నేరమయ, ధనమయ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఎంసీపీఐ (యూ) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ అండర్ బ్రిడ్జి ఓంకార్ భవన్‌లో మద్దికాయల ఓంకార్ 17 వ వర్ధంతి కార్యక్రమంలో ఎగ్గెని మల్లికార్జున్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ఓంకార్ అనాడు పేద ప్రజల బ్రతుకులు మార్చడానికి తన జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని పేద ప్రజల కోసం అనేక పోరాటలు చేసి జీవితా కాలం ఉన్నాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో వరంగల్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ పార్టీ నగర సహాయ కార్యదర్శి చుంచు జగదీశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు నగేష్, ప్రత్యుషా, ఓదెలు, రత్నం, ప్రభాకర్, నర్సయ్య, అనిల్, రఘుపతి, స్వప్న, రవి, వెంకన్న, యాకయ్య, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నర్ర ప్రతాప్

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు

కేయూ క్యాంపస్ : సీపీఆర్ ద్వారా ప్రాణాలు కాపాడవచ్చునని ప్రముఖ గుండె వైద్యనిపుణులు రామక శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కేయూలోని ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో పరిపాలనాభవనం సెనేట్‌హాల్‌లో నిర్వహించిన సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి హాజరయ్యారు. వీసీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఆర్ అవగాహనతో గుండెపోటు నుంచి ప్రాణాలను రక్షించవచ్చునని తెలిపారు.

కాజీపేట రూరల్ : కాజీపేట జంక్షన్‌లో శుక్రవారం తెలంగాణ హెల్త్ అండ్ ఫ్యామిలి వెల్ఫేర్ శాఖ నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో సీపీఆర్ (కార్డియా పల్మనరీ రిససిటేషన్–హృదయ శ్వాసకోశ పునరుజ్జీవం)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 108 కాజీపేట ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లింగాల శివకుమార్ తెలిపారు.

ఖిలా వరంగల్ : వరంగల్ ఉర్సు కరీమాబాద్ ప్రభుత్వ పాఠమిక, ఉన్నత పాఠశాల ప్రాంగణం, వరంగల్ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో 108 వాహన సిబ్బంది క్రాంతి కుమార్, కర్ణాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం సీపీఆర్‌పై వేర్వేరుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గుండెనొప్పి రాగానే సీపీఆర్ చేసే విధానాన్ని పిల్లలు, ప్రయాణికులు అవగాహన కల్పించారు.



కాజీపేట రూరల్ : కాజీపేట జంక్షన్‌లో సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న 108 సిబ్బంది

నరకాసుర వధను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మరుపల్ల రవి

ఖిలా వరంగల్: వరంగల్ ఉర్సు రంగలీల మైదానంలో ఈనెల 19న జరిగే నరకాసుర వధ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్పొరేటర్ మరుపల్ల రవి పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ కరీమాబాద్‌లోని బీరన్న గుడిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగలీల మైదానంలో19న సాయంత్రం 6 గంటల నుంచి నరకాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్యశారదా, సీపీ సన్‌ప్రీత్‌సింగ్, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, డిప్యూటీ మేయర్ రిజ్వాన సమీమ్, డీసీపీలు, తహసీల్దార్ ఇక్బాల్, ఇతర శాఖల అధికారులు హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు కనుకుంట్ల రవి, గౌతం, రాంమూర్తి, మధు, బాల కొమురెల్లి, కుమార్, మోహన్, కుమారస్వామి, నరసింహ, శ్యామ్, రాజు, సతీష్, రంజిత్ ద్రౌపది, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల పంపిణీ

హసన్‌పర్తి : నగరంలోని లార్డ్స్ వృద్ధాశ్రమంలో శుక్రవారం పండ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన డాక్టర్ లెక్కల సాయి ప్రసన్న జన్మదినాన్ని పురస్కరించుకుని కార్యక్రమం నిర్వహించారు. పున్నంచందర్‌రెడ్డి, విక్టర్‌బాబు పాల్గొన్నారు.

బాధితుల మొబైల్ ఫోన్లు అప్పగింత

ఖిలా వరంగల్ : ఇటీవల వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 27 మొబైల్ ఫోన్లను శుక్రవారం ఇన్‌స్పెక్టర్ బొల్లం రమేశ్‌తో కలిసి ఏ ఎస్పీ శుభం బాధితులకు అప్పగించారు. ప్రజలు పోగొట్టుకున్న రూ.5,40 లక్షల విలువైన 27 మొబైల్ ఫోన్లు సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి బాధితులకు అందజేశారు.

ఆటోకార్మికులు సంఘటితంగా ఉద్యమించాలి

హన్మకొండ చౌరస్తా : వరంగల్ మహా నగరంలోని ఆటో కార్మికులంతా సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమించాలని ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (టీయుసీఐ) రాష్ట్ర అధ్యక్షుడు పి.సూర్యం పిలుపునిచ్చారు. హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్ టీయూసీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం అర్శం అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతు గ్రేటర్ వరంగల్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీ తర్వాత ఆటో, టాటా ఏస్ వాహనాలే ప్రజలకు సేవలందిస్తున్నాయని అన్నారు.

కేడీసీలో ఈకో క్యాంపస్ బజార్

విద్యారణ్యపురి : హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈకో క్యాంపస్ బజార్‌ను శుక్రవారం ఏర్పాటు చేశారు. వివిధ రకాల పర్యావరణ హిత ఉత్పత్తులను ప్రదర్శనను కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం శ్రీనివాస్ ప్రారంభించారు.

ఘనంగా పేదరిక నిర్మూలన దినోత్సవం

ఖిలా వరంగల్ : అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా శుక్రవారం వరంగల్ రంగశాయిపేటలోని మహిళా స్వశక్తి భవనంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మల్లారెడ్డి ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్ సురేష్ హాజరై మాట్లాడారు.

పోస్టర్ ఆవిష్కరణ

హన్మకొండ చౌరస్తా : ఈ నెల 19న నయీంనగర్‌లోని వాగ్దేవి కళాశాల ఆడిటోరియంలో పాడుదాం ఒకచోట (లెటస్ సింగ్ టు గెదర్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని టౌన్ హాల్‌లో నిర్వాహకులతో కలిసి శుక్రవారం పాటల పోస్టర్లను ఆవిష్కరించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ మధురమైన పాటల ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు ఒత్తిడిని జయించవచ్చన్నారు.

విద్యార్థులు అభివృద్ధివైపు దృష్టి సారించాలి

హసన్‌పర్తి : విద్యార్థులు పరిశ్రమకు సంబంధించిన ఫ్రంట్ ఎండ్ బ్యాకెండ్ అభివృద్ధి వైపు దృషి సారించాలని అని నార్తర్న్ టూల్ అండ్ ఎక్విప్‌మెంట్ టాలెంట్ ఎంగేజ్‌మెంట్ లీడర్ ఫణీంధర్ సంగం అన్నారు. కిట్స్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం ‘సమ్మోడి–25 శుక్రవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థి సంఘం ద్వారా నైపుణ్యాభివృద్ధి కోసం సృష్టించండి.. సహకరించండి ఆవిష్కరించండి అంటూ సందేశం ఇచ్చారు. పరిశ్రమలు వివిధ సాంకేతిక నైపుణ్యాల, అభివృద్ధి సామర్థ్యాలను ఆశిస్తాయన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిచారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని సీడీని ఆవిష్కరించారు.

సంక్షిప్త సమాచారం

రాష్ట్రస్థాయి బృందగీతాల పోటీలకు విద్యార్థులు

విద్యారణ్యపురి : భారత్ వికాస్‌పరిషత్ (బీవీపీ) ఇటీవలనే నిర్వహించిన జిల్లా స్థాయి జాతీయ బృంద గీతాల పోటీల్లో విజేతలైన ఉత్తమ ప్రతిభను కనపర్చిన విద్యార్థులకు ఈనెల 18న హైదరాబాద్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి జాతీయ పోటీలకు ఎంపికైన వరంగల్‌లోని నాగార్జున ప్రైమ్‌స్కూల్ విద్యార్థులను పంపుతున్నట్లు బీవీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సుధీర్‌కుమార్, జిల్లా పధాన కార్యదర్శి కె సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. హైదరాబాద్‌లోని నాంపెల్లిలోని పిఎస్ఎం హైస్కూల్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి జాతీయ బృందగీతాలపోటీలకు మొత్తం 16 మంది విద్యార్థులను ఎంపికచేశామని తెలిపారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

హన్మకొండ : కామర్స్ టాలెంట్ టెస్ట్ విజేతలకు నగదు బహుమతి ప్రదానం చేశారు. వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా కామర్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. వివిధ కళాశాలల నుంచి మొత్తం 415 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రూ.10,000 నగదు బహుమతులు అందజేశారు. ప్రతిభకనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు.

బాణసంచా పంపిణీ

రామన్నపేట : నగరంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులు, అనాథ పిల్లలకు దీపావళి పండుగ సందర్భంగా వరంగల్ ధర్మారం రోడ్డులోని హోల్ సేల్ కాంప్లెక్స్ షటర్ నంబర్ 16లోని హేమచల ఫైర్ వర్క్స్ యజమాని తాటికొండ రామారావు టపాసులు పంపిణీ చేశారు. అనితారెడ్డి, వీరేశం పాల్గొన్నారు.

అవినీతి అధికారులను శాశ్వతంగా తొలగించాలి

హన్మకొండ : మత్స్య శాఖలో అవినీతి అధికారిణి నాగమణి, ఫీల్డ్ ఆఫీసర్ హరీష్‌లను శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పులి రాజేష్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ డిమాండ్ చేశారు. నర్సంపేట మండలం మాదన్నపేట సొసైటీలో నూతన సభ్యత్వ నమోదుకు రూ.80 వేలు లంచం డిమాండ్ చేయగా, రూ.75 వేలు అధికారులకు ఇస్తుండగా అవినీతి నిరోధక అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారన్నారు. గ్రామాల సొసైటీల రిజిస్ట్రేషన్ అంశంలో ఇలాగే వేధిస్తే మెపా నాయకులు కలిసి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించినట్లు గుర్తు చేశారు.

ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్స్ ప్రారంభం

హసన్‌పర్తి : నగరంలోని కిట్స్ కళాశాల మైదానంలో ఇంటర్ కాలేజియేట్ పురుషుల టోర్నమెంట్స్ శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు రెండురోజుల పాటు కొనసాగనున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేయూ వీసీ డాక్టర్ ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆటలు శారీరక దృఢత్వం, మానసిక వికాసానికి దోహదపడుతాయన్నారు. క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కిట్స్ కళాశాల అదనపు కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల వితరణ

విద్యారణ్యపురి : యూత్ ఫర్ సేవా చాప్టర్ ఆధ్వర్యంలో హనుమకొండ మండలంలోని పది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష రాసే వారికి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. శుక్రవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌లో ఎంఈఓ నెహ్రూనాయక్ పాల్గొన్నారు.

భూములు వెంటనే అప్పగించాలి



హన్మకొండ అర్బన్ : భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన భూములను వెంటనే హౌసింగ్ సొసైటీకి అప్పగించాలని టీఎన్జీఓస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎన్జీఓస్ యూనియన్ కేంద్రం సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ ఆదేశాల మేరకు భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ ద్వారా గోపనపల్లి లో ప్రభుత్వం ఉద్యోగులకు కేటాయించిన భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడం చేస్తున్న నిరసన దీక్షలు శుక్రవారం 94వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు శుక్రవారం హనుమకొండ జిల్లా టీఎన్జీఓస్ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

బంద్‌కు అన్ని వర్గాలు సహకరించాలి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై నేడు(శనివారం) జరిగే బంద్ విజయవంతానికి అన్ని వర్గాలు సహకరించాలని పలువురు వక్తలు కోరారు. బంద్‌కు ఆయా పార్టీల నాయకులు, వామపక్ష పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల సంఘాలు, వామపక్షాలు మద్దతు ప్రకటించాయి. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం పార్టీల నాయకులు, కార్యకర్తలు, బీసీ జేఏసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి, నెట్‌వర్క్



హన్మకొండ చౌరస్తా : వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, బీసీ జేఏసీ బాధ్యులు



హన్మకొండ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ, బీసీ జేఏసీ నాయకులు



నయీంనగర్ : మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ వేణుగోపాల్‌గౌడ్



కేయూ క్యాంపస్ : పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు



వరంగల్ చౌరస్తా : మాట్లాడుతున్న బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



వరంగల్ : సమావేశంలో పాల్గొన్న పద్మశాలి సంఘం నాయకులు



వరంగల్ లీగల్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు